ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 11.03.2026 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. పెరుగుతున్న ఎల్‌పీజీ ధరలు  ఇతర అంశాలపై ప్రతిపక్షాల గందరగోళం మధ్య లోక్‌సభ మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడి తిరిగి ప్రారంభమైంది.
2. దేశంలో ఆటోమేటిక్ ట్రైన్ ప్రొటెక్షన్ సిస్టమ్ 'కవచ్' పనులు వేగంగా జరుగుతున్నాయని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.
3. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో పర్యటించనున్నారు.
4. తెలంగాణ నూతన గవర్నర్ గా శివ ప్రతాప్ శుక్లా ఈ ఉదయం ప్రమాణ స్వీకారం చేశారు.

**LS – ADJOURN:**

పెరుగుతున్న ఎల్‌పీజీ ధరలు, ఇతర అంశాలపై ప్రతిపక్షాల గందరగోళం మధ్య లోక్‌సభ మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడింది. పశ్చిమ ఆసియాలో కొనసాగుతున్న ఘర్షణల నేపథ్యంలో ఎల్‌పీజీ కొరత ఏర్పడిందన్న నివేదికలపై చర్చ జరపాలని ప్రతిపక్ష సభ్యులు డిమాండ్ చేశారు. ఉదయం 11 గంటలకు సభ ప్రారంభమైనప్పుడు ప్రశ్నోత్తరాల సమయాన్ని చేపట్టారు. ప్రతిపక్ష సభ్యుల నినాదాల మధ్య ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ డిజిటల్ యాక్సెస్ కవచ్ ప్రాజెక్టుల అమలుపై అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చారు. అధ్యక్ష స్థానంలో ఉన్న దిలీప్ సైకియా సభను నడపడానికి ప్రయత్నించినప్పటికీ, ప్రతిపక్షాల రచ్చ కారణంగా సభ మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడింది.

**NSD**

**LS-RAILWAYS:**

దేశంలో ఆటోమేటిక్ ట్రైన్ ప్రొటెక్షన్ సిస్టమ్ 'కవచ్' పనులు వేగంగా జరుగుతున్నాయని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఈరోజు లోక్‌సభలో అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ, కవచ్ అనేది ఐదు ఉప-వ్యవస్థలతో కూడిన అత్యంత క్లిష్టమైన వ్యవస్థ అని వైష్ణవ్ చెప్పారు. 8 వేల 570 కిలో మీటర్ల మేర ఆప్టికల్ ఫైబర్ కేబుల్స్ (OFC) ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. 1100 కి పైగా టెలికాం టవర్లు, స్టేషన్లలో 767 స్టేషన్ డేటా సెంటర్లు ఏర్పాటు చేసినట్లు మంత్రి చెప్పారు. 6 వేల 776 కిలో మీటర్ల మేర ట్రాక్ సైడ్ ఎక్విప్‌మెంట్‌ను అమర్చినట్లు ఆయన పేర్కొన్నారు. కవచ్ వ్యవస్థ పనులు 90వ దశకంలోనే ప్రారంభం కావాల్సి ఉందని, అయితే 2014లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బాధ్యతలు చేపట్టిన తర్వాతే ఇది ప్రారంభమైందని వైష్ణవ్ అన్నారు. మరో అనుబంధ ప్రశ్నకు సమాధానమిస్తూ, వన్యప్రాణుల సంరక్షణ కోసం అండర్‌పాస్‌లు,  ఓవర్‌పాస్‌ల వంటి పలు చర్యలను రైల్వే చేపట్టిందని మంత్రి చెప్పారు. ఏనుగులతో సహా వన్యప్రాణులను రక్షించడానికి రైల్వే మంత్రిత్వ శాఖ ఆప్టికల్ ఫైబర్ కేబుల్స్  ఏఐ (AI) కెమెరాల వంటి సాంకేతికతలను ఉపయోగిస్తోందని ఆయన తెలిపారు. కొంకణ్ రైల్వేపై అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, సామర్థ్యాన్ని పెంచడానికి వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదిక (DPR) పనులు జరుగుతున్నాయని వైష్ణవ్ చెప్పారు. కొంకణ్ రైలు ఒక ముఖ్యమైన మార్గమని, సొరంగాలు, ట్రాక్‌లను బలోపేతం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. ఇందులో మహారాష్ట్ర, గోవా, కర్ణాటక, కేరళ నాలుగు రాష్ట్రాలు భాగస్వాములుగా ఉన్నాయని పేర్కొంటూ, కర్ణాటక, కేరళ రాష్ట్ర ప్రభుత్వాల నుండి మరింత సహకారం కోరారు.

**NSD**

**CHHATTISGARH-CABINET:**

ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం 'మత స్వేచ్ఛ బిల్లు, 2026' ముసాయిదాకు ఆమోదం తెలిపింది. నిన్న సాయంత్రం రాయ్‌పూర్‌లో ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో ఒక మతం నుండి మరొక మతానికి మారే సమయంలో బలం, ప్రేరేపణ, మోసపూరిత మార్గాలు, అనవసర ప్రభావం లేదా తప్పుదారి పట్టించడం ద్వారా జరిగే మత మార్పిడిలను సమర్థవంతంగా అరికట్టడం ఈ ప్రతిపాదిత చట్టం

లక్ష్యం. ఛత్తీస్‌గఢ్ శాసనసభలో ప్రస్తుతం జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశపెట్టనున్నారు.

**NSD**

**PM- KERALAM TN VISIT:**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. కేరళ పర్యటనలో భాగంగా, ఈ మధ్యాహ్నం ఎర్నాకుళంలో సుమారు 10 వేల 800 కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారు. ఈ కార్యక్రమంలో ఆయన బహిరంగ సభను ఉద్దేశించి ప్రసంగిస్తారు. అనంతరం తమిళనాడులో, తిరుచిరాపల్లిలో సుమారు 5 వేల 650 కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులను ప్రధానమంత్రి ప్రారంభించనున్నారు. పెట్రోలియం, ఖనిజ యువు మౌలిక సదుపాయాలు, గ్రామీణ అనుసంధానం హైవే అభివృద్ధి వంటి కీలక రంగాలకు సంబంధించి ఈ ప్రాజెక్టులు ఉన్నాయి. ఈ సందర్భంగా ప్రధానస మంత్రి ఐదు కొత్త రైలు సర్వీసులను జెండా ఊపి ప్రారంభించడంతో పాటు బహిరంగ సభలో ప్రసంగిస్తారు. ఈ రైలు సర్వీసులలో రెండు అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌లు, రెండు ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఒక ప్యాసింజర్ రైలు ఉన్నాయి. నాగర్‌కోయిల్-చర్లపల్లి అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ దక్షిణ తమిళనాడు, తెలంగాణ మధ్య అనుసంధానాన్ని మెరుగుపరుస్తుంది, అలాగే తమిళనాడు  ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాలకు సేవలు అందిస్తుంది. పోదనూర్-ధన్‌బాద్ అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ దక్షిణ భారతదేశాన్ని తూర్పు భారతదేశంలోని ఖనిజ పారిశ్రామిక ప్రాంతాలతో అనుసంధానిస్తూ రైలు మార్గాలను బలోపేతం చేస్తుంది. వీటితో పాటు రామేశ్వరం-మంగళూరు ఎక్స్‌ప్రెస్, తిరునెల్వేలి-మంగళూరు ఎక్స్‌ప్రెస్ మయిలాడుతురై-తిరువారూర్-కారైక్కుడి ప్యాసింజర్ రైలు సర్వీసులు కూడా ప్రారంభం కానున్నాయి. ఈ రైలు సర్వీసులు ఆ ప్రాంతంలో రైలు అనుసంధానాన్ని పెంపొందించడమే కాకుండా ప్రాంతీయ ఆర్థిక వృద్ధికి తోడ్పడతాయి.

**NSD**

**TG GOVERNOR:**

తెలంగాణ రాష్ట్ర నూతన గవర్నర్‌గా శివ ప్రతాప్ శుక్లా ప్రమాణస్వీకారం చేశారు.

హైదరాబాద్‌లోని లోక్ భవన్‌లో జరిగిన ఈ వేడుకలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి హాజరయ్యారు. వీరితో పాటు రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, వివిధ రాజకీయ పార్టీల ప్రముఖ నాయకులు పాల్గొన్నారు. ప్రభుత్వ యంత్రాంగం తరపున ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు ఈ వేడుకలకు హాజరయ్యారు. హైదరాబాద్‌లోని లోక్ భవన్‌లో జరిగిన ఈ వేడుకలో తెలంగాణ రాష్ట్ర నూతన గవర్నర్‌గా శివ ప్రతాప్ శుక్లా తో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ ప్రమాణస్వీకారం చేయించారు.

**బైట్ ... గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా**

**NSD**

**REV. US-RELIANCE INVESTMENT:**

అమెరికాలో 50 ఏళ్ల తర్వాత నిర్మించనున్న మొదటి భారీ చమురు రిఫైనరీ 'అమెరికా ఫస్ట్ రిఫైనింగ్' ప్రారంభించేందుకు భారతదేశానికి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌తో చారిత్రాత్మకమైన 300 బిలియన్ అమెరికన్ డాలర్ల భాగస్వామ్యాన్ని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ట్రంప్ ఈ ప్రక్రియను 'ట్రూత్ సోషల్' వేదికగా వెల్లడిస్తూ, ఇది అమెరికా ఇంధన రంగానికి ఒక మైలురాయి లాంటి ఒప్పందమని అభివర్ణించారు. టెక్సాస్‌లోని పోర్ట్ ఆఫ్ బ్రౌన్స్‌విల్లేలో ఏర్పాటు కానున్న ఈ సౌకర్యం, అమెరికా చరిత్రలోనే అతిపెద్ద పెట్టుబడిగా వర్ణించబడింది. ఇది వేలాది ఉద్యోగాలను సృష్టించడమే కాకుండా ప్రపంచంలోనే అత్యంత స్వచ్ఛమైన రిఫైనరీగా నిలుస్తుందని భావిస్తున్నారు. పశ్చిమ ఆసియాలో ఇరాన్ దాడుల వల్ల గ్లోబల్ ఆయిల్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలిగిన క్లిష్ట సమయంలో ఈ ప్రకటన వెలువడింది. దేశీయ ఉత్పత్తి ఎగుమతులను పెంచడం ద్వారా, ఈ కొత్త రిఫైనరీ అమెరికా జాతీయ భద్రతను బలోపేతం చేయడమే కాకుండా అంతర్జాతీయ ఇంధన మార్కెట్లను స్థిరపరచాలని లక్ష్యంగా పెట్టుకుంది.

**NSD**

**LPG:**
దేశంలో గృహ వినియోగదారులకు ఎటువంటి ఇంధన కొరత లేదని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం హామీ ఇచ్చింది. దేశీయ వినియోగదారులకు తక్కువ ధరకే నిరంతర ఇంధన సరఫరాను అందించేందుకు తాము కట్టుబడి ఉన్నామని ప్రభుత్వం స్పష్టం చేసింది. భారతదేశ ఇంధన దిగుమతులు వివిధ వనరులు మార్గాల ద్వారా నిరంతరాయంగా కొనసాగుతున్నాయని పెట్రోలియం ఖనిజ వాయువు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో చెప్పారు. ఇదే సమయంలో, చమురు కంపెనీలు దేశంలో ఎల్‌పీజీ (LPG) ఉత్పత్తిని కూడా పెంచాయి.

**NSD**

**MORN. MoCA- STATEMENT:**
పశ్చిమ ఆసియా ప్రాంతంలోని తాజా పరిణామాలను, ఆ ప్రాంతంలో దేశాల మధ్య విమాన ప్రయాణాలపై వాటి ప్రభావాన్ని తాము నిశితంగా గమనిస్తున్నట్లు పౌర విమానయాన మంత్రిత్వ శాఖ తెలిపింది. మస్కట్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రత్యామ్నాయ విమానాశ్రయంగా ఉపయోగించడానికి అనుమతించేలా డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (DGCA) సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటోంది.

**NSD**

**IMD**
ఈరోజు గుజరాత్‌లో వడగాల్పుల నుండి తీవ్రమైన వడగాల్పులు వీచే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (IMD) అంచనా వేసింది. ఇటువంటి పరిస్థితులే కొంకణ్, గోవా, విదర్భ, పశ్చిమ రాజస్థాన్‌లలో కూడా ఉండవచ్చని పేర్కొంది. మరోవైపు, జమ్మూ-కాశ్మీర్, లడఖ్, గిల్గిత్-బాల్టిస్తాన్, ముజఫరాబాద్ ప్రాంతాలలో ఈరోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ సంస్థ అంచనా వేసింది. హిమాచల్ ప్రదేశ్‌లో రేపటి వరకు ఉరుములతో కూడిన వడగళ్ల వానలు కురిసే అవకాశం ఉందని, అలాగే ఈశాన్య భారతదేశం, బీహార్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్ రాష్ట్రాలలో మెరుపులతో కూడిన ఉరుములు వచ్చే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

**MINISTRY OF HEALTH - PUBLIC COMMENTS:**

రక్త ఉత్పత్తుల పరీక్షకు సంబంధించి డ్రగ్స్ రూల్స్, 1945లోని షెడ్యూల్ ఎఫ్ లోని పారా జి ని సవరించాలనే ప్రతిపాదనపై ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ప్రజల అభిప్రాయాలను కోరింది. దేశ నియంత్రణ వ్యవస్థను అంతర్జాతీయంగా ఆమోదించిన ఫార్మాకోపియల్ ప్రమాణాలతో అనుసంధానించడం ఈ సవరణ లక్ష్యం అని మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

**SHUKLA:: KAMINI DPP 11.03.2026**
**LS - ADJOURN**

Lok Sabha was adjourned till 12 noon following uproar by Opposition over rising LPG prices and other issues. The opposition members demanded a discussion on the reported shortage of LPG amid the ongoing conflict in West Asia. When the House began its proceedings at 11 AM, the House took up Question Hour. Electronics and IT Minister Ashwini Vaishnaw replied to a question on Digital access and implementation of Kavach projects, amid sloganeering by the opposition members. The presiding officer, Dilip Saikia tried to run the House but due to opposition ruckus, the House was adjourned till 12 noon.

**DIPENDRA/SANJEEV/1150**

**SHUKLA:: KAMINI DPP 11.03.2026**
**LS-RAILWAYS**

Minister for Railways Ashwini Vaishnaw has informed that work on the Automatic Train Protection system KAVACH in the country is progressing at a fast pace. Replying to supplementaries in the Lok Sabha today, Mr Vaishnaw said, KAVACH is a very complex system with five sub-systems. He said, Optical Fibre Cables, OFC have been installed in eight thousand 570 kilometres. The Minister said, over 1100 Telecom Towers has been put in place and 767 station data centres have been established in stations. He said, Track Side Equipment have been installed in six thousand 776 kilometres. Mr Vaishnaw said, the work on the KAVACH system should have started in the 90's but it was started after Prime Minister Narendra Modi took charge in 2014.

**(BYTE : VAISHNAW)**

Replying to another supplementary, the Minister said, Railways has taken

several steps to protect wildlife, like creating underpasses and overpasses. He said, Ministry of Railways is using technologies like Optical Fibre Cables and AI Cameras to protect wildlife, including elephants. In his reply to a question on Konkan Railways, Mr Vaishnaw said, Detailed Project Report work is underway to increase capacity. He said, Konkan Rail is an important line, and efforts are on to strengthen the tunnels and tracks. He added that four states Maharashtra, Goa, Karnataka and Kerala are stakeholders in it and sought more cooperation from Karnataka and Kerala State governments.

**ANUPAM/DIPENDRA/1204**

**SHUKLA:: KAMINI DP-I 11.03.2026**

**CHHATTISGARH-CABINET**

Chhattisgarh government has approved the draft of Freedom of Religion Bill, 2026. The decision was taken at a Cabinet meeting held in Raipur yesterday evening under the chairmanship of Chief Minister Vishnu Deo Sai. The proposed legislation aims to effectively curb religious conversions carried out through force, inducement, fraudulent means, undue influence or misrepresentation while converting from one religion to another in the state. The Bill will be introduced during the ongoing Budget Session of the Chhattisgarh Legislative Assembly.

**Vikalp Shukla/RAIPUR/MAIL/1202**

**TRIPTI:NT MP-I**

**11.03.2026**

**PM- KERALAM TN VISIT**

Prime Minister Narendra Modi will be visiting Keralam and Tamil Nadu today. In Keralam, the Prime Minister will inaugurate, and lay the foundation stone of multiple developmental projects worth around 10 thousand 800 crore rupees at Ernakulum this afternoon. Prime Minister Modi will also address a gathering during the programme. In Tamil Nadu, the Prime Minister will launch projects worth about 5 thousand 650 crore rupees in Tiruchirappalli. The projects cover key sectors like petroleum and natural gas infrastructure, rural connectivity and highway development. The Prime Minister will also flag off five new train services and address a gathering on the occasion. More from our correspondent:

**(V/C-ANAND KUMAR)**

***The train services which will be introduced include two Amrit Bharat Express , two Express trains and a passenger train***

***service.The Nagercoil-Charlapalli Amrit Bharat Express will improve connectivity between southern Tamil Nadu and Telangana while serving several districts across Tamil Nadu and Andhra Pradesh. The Podanur-Dhanbad Amrit Bharat Express will strengthen rail links between southern India and the mineral and industrial belt of eastern India. The other three train services which will be introduced are Rameswaram-Mangaluru Express, Tirunelveli-Mangaluru Express and Mayiladuthurai-Thiruvarur-Karaikkudi passenger train. These train services will not only enhance rail connectivity in the region but also support regional economic growth. Anand Kumar for Akashvani News, Coimbatore.***

**<><><>ANAND/MAIL/CB/0435**

**TRIPTI MP-II 11-03-2026**

**REV. US-RELIANCE INVESTMENT**

President Donald Trump hhas announced a historic 300 billion US Dollars partnership with India's Reliance Industries Ltd to open America First Refining, the first new major oil refinery in the U.S. in 50 years. **Trump made the announcement in a post on the social media platform, Truth Social, describing the project as a landmark deal for the US energy sector.** Located at the Port of Brownsville, Texas, the facility is described as the largest investment in U.S. history and is expected to create thousands of jobs while serving as the cleanest refinery in the world. This strategic move follows his America First agenda of lowering taxes and streamlining permits to achieve energy dominance. The announcement comes at a critical time as conflict in West Asia, involving Iranian strikes on regional energy infrastructure and military bases, has severely disrupted global oil supplies through the Strait of Hormuz. By boosting domestic production and exports, the new refinery aims to strengthen American national security and stabilize energy markets amid these global tensions.

**VISHAL/ANI/0817**

**SHUKLA DP-I 11.03.2026**

**MINISTRY OF HEALTH - PUBLIC COMMENTS**

The Ministry of Health and Family Welfare has invited public

comments on a proposal to amend Para G of Schedule F under the Drugs Rules, 1945, relating to testing of blood products. The Ministry said the amendment aims to align India's regulatory framework with internationally accepted pharmacopoeial standards. It also said that As per the Indian, British, United States and European Pharmacopoeias, pooled human plasma is mandatorily tested for Hepatitis B surface antigen, Hepatitis C virus RNA and HIV antibodies before fractionation. The Ministry also said that Currently, final products are tested again for the same markers, leading to duplication. The proposed amendment seeks to remove such redundant testing while maintaining high patient safety standards.

**BHANU/NITIKA/1157**

**TRIPTI MP-I 11-03-2026**

**IMD WEATHER**

The India Meteorological Department (IMD) has forecast heat wave to severe heat wave conditions in Gujarat for today. Similar conditions are expected over Konkan, Goa, Vidarbha and West Rajasthan. The Weather agency has also predicted heavy rainfall over Jammu-Kashmir, Ladakh, Gilgit-Baltistan and Muzaffarabad for the day. The Met Department said, thunderstorms accompanied with hailstorm are expected over Himachal Pradesh till tomorrow while in North Eastern India, Bihar, Odisha, West Bengal and Jharkhand thunderstorms accompanied with lightning are expected.

**<><>SAMARTH/0706**